
# జగపతి స్వగతం

వి.వి.యస్. అచ్యుతవల్లి



అనవసరంగా పెద్ద రభస చేసేస్తోంది వసుధ. ఇప్పుడేం కొంప మునిగిందని? ఇరవయిఏళ్ళ సంసారం చేసింది. నాతో ఎన్నడూ పన్నెత్తి ఒక్క పరుష వాక్యం అని ఎరుగదు. అర్ధరాత్రి లేపి ఫలానా వూరు క్యాంప్‌కి వెళ్ళాలి అంటే కహకహలాడుతూ రొట్టెలూ, కాఫీ చేసి ఇచ్చేది. ఒక్కరోజూ తలనొప్పి అని మూలగలేదు. విసుగు వుండేదికాదు. స్నేహితుల్ని ఎంతమందిని తీసుకువచ్చినా, వాళ్ళకి కాఫీలు ఫలహారాలు చేసిస్తూ సరదాగా కలుపుగోలుతనంగా వుండేది. ఎవరితో నన్న మాట్లాడినా హుందాగా, దర్జాగా మాట్లాడేది. మా ఆఫీసులో నాతో ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు ఎంతోమంది ఇంటికి వచ్చేవారు. వాళ్ళల్లో పెళ్ళికాని యువతులుకూడా వుండేవారు. ఎంతో అందమయినవాళ్ళు తన కన్న ఎక్కువ చదువుకున్నవాళ్ళు నాతో జీపులో క్యాంప్‌లకు బయలుదేరినా ఎంతో నిర్మలంగా టిఫిన్లు, పళ్ళూ బుట్టలో సర్ది సీట్లో నిలబెడేది. అందరు స్త్రీలూ కూడా "పతీ: నీవు చాలా అదృష్టవంతుడవోయ్: అంత అర్థం చేసుకొనే భార్య నీకు దొరికింది" అనేవారు.

ఎంతో సంస్కారంగామాటామన్ననా, గౌరవం పొందేది బంధువుల్లో ఇద్దరం ఎంతో అన్యోన్యమయిన దంపతులం అని పేరు పొందేము. అందరూ కూడా, పతీ వసుధాలా వుండాలి. అంటూ నూతన వధూవరులని ఆశీర్వదించేవారు చెల్లాయి పెళ్ళికి నాన్న నాలుగు వేల రూపాయలు సర్దాలంటే వెంటనే అప్పటి కప్పుడు తన వడ్డాణం, పెద్దగొలుసూ బ్యాంకులో పెట్టమని ఇచ్చింది. అన్నయ్యల భార్యలు తమవేకాక ఇరుగు పొరుగూ నడిగి ఎరువు తెచ్చుకున్న నగలుకూడా అలంకరించుకొని పెళ్ళిలో గలగలమంటూ తిరుగుతూవుంటే వస్తువులుండీకూడా వసుధ సింగిల్‌చైన్‌తో తిరిగింది. అయినా ముఖం చామంతిపూవల్లే కలకలమంటూ నవ్వుతూనేవుంది. చిక్క చూపులతో విసవిసలాడలేదు. ఎంతో హుందా అయిన మనిషి. డబ్బుకి కాపీనంలేదు. భారీ చెయ్యి. మరి కామాక్షి విషయంలో ఎందుకింత రాద్ధాంతం చేస్తూందో? కామాక్షి తనముందు ఎంత? ఏదో ఒక మూల గుప్పెడు మెతుకులు తిని పడివుండే మనిషి. వసుధకేమి లోటు? అయిదుగురు పిల్లలున్నారు. అందమున్నది, ధనమున్నది. అది లేదో ఇదిలేదోమంటూ నలుగురితో చెప్పుకుని ఏడిస్తే తప్ప కామాక్షి గురించి ఎవరూ ఏమీ అనుమానపడరు. నిజానికి కామాక్షిలో నేనేమి చూసానో నాకే అర్థం కావటంలేదు. ఇప్పుడు కాళ్ళనపడ్డ పాము కరవక మానుతుందా అన్నట్లు అయింది. అప్పటికి వసుధ పుట్టింటికివెళ్ళి అయిదు నెలలు అయ్యింది. వాళ్ళ వాళ్ళకి మరీ అపురూపం. నలుగురు పిల్లలతల్లి అయినా కాన్పుకి తీసుకువెళ్ళినవాళ్ళు పిల్లాడికి అయిదోనెల వస్తేగాని పంపేవారుకాదు. నాతిగల బ్రహ్మచర్యం చేసి చేసి విసుగెత్తిపోయేను. కామాక్షి పక్కవాటాలో వుండేది. అస్తమానూ, పచ్చళ్ళో కూరలో తెస్తూ వుండేది. నాకుచచ్చే మొహమాటంగా వుండేది. కామాక్షి అందగత్తె కాదు. కాని పురుషస్పర్శ ఎరుగని ముదరబారినకన్నె. వయసు తప్పి పుచ్చుకుందుకు తాపత్రయపడేది. అయిదుగురు పిల్లల తల్లి అయినా పచ్చగా పొడుగ్గా కాటుకకళ్ళతో నుదుట ఎర్రని గుండ్రని కుంకుమబొట్టుతో కలకల్లాడే వసుధకీ, కామాక్షికీ పోలికేలేదు. జానెడు జాకెట్టులో బిగతీసి కట్టిన బ్రాసరీ ఉక్కిరి బిక్కిరిగా ఉండేది. చిప్పలాబొట్టుకే సరిపోయే నుదురు. ఎదుటి మనిషికి గుచ్చుకునేలా సూదిచూపులతో చింతాకంత కళ్ళు. కలిసిన కనుబొమ్మలు మాట్లాడితే వయ్యారాలు పోతూ వుండేది. అట్లు చేసాననీ, పిట్లు చేసాననీ మాటి మాటికీ వస్తూ వుండేది. వసుధ పండగలనీ, పబ్బాలనీ, అన్నలు వచ్చారని, అక్కలు వెళ్ళారనీ మాటిమాటికీ వెళ్తూ వుండేది. కామాక్షికి వయస్సు ముదురుతోంది. కట్నకానుకలు ఇచ్చినా పెళ్ళి చేసుకొనే వాడు కామాక్షి అందానికి దొరకటంకష్టం. కామాక్షిని అవసరానికి వాడుకుంటే తప్పేమిటి అనిపించింది.

కామాక్షి పెద్ద బెట్టు చేయలేదు. తేలిగానే లొంగిపోయింది. అనుకోకూడదుకానీ వయస్సు ముదిరి, అనుభవం కోసం తహతహలాడుతున్న మనిషేమో. చాలా ఆనందం ఇవ్వకలిగింది. పైకి కురూపిలా కన్పించినా మగవాడికి కావల్సిన సెక్స్ సౌఖ్యం చాలా గొప్పగా అందివ్వకలదు. ఆమెతో వాంఛ చాలా తీవ్రంగా వుంటుంది. కట్నాలు చాలవనీ, నలుపనీ, చదువులేదనీ తిరిగిపోయే పెళ్ళికొడుకులు ఆమెని ఒక్కసారి అనుభవించారంటే ఇంక వదలలేరు. కాని పెళ్ళి

చూపులకొచ్చే పెళ్ళికొడుకులకి ఆ అవకాశం ఇవ్వరు కదా పెద్దవాళ్ళు?

"మీవద్దే ఉండిపోతాను. ఎలాగో అలా అక్కగారిని ఒప్పించండి" అని ఏడిచింది. పాపం. ఇంత జరిగాక ఎల్లా వదులుతాను? ఏమయినా అటు సూర్యుడు ఇటు పొడిచినా కామాక్షిని వదలలేను. వసుధకేం తెగులా? ఇరవయిఏళ్ళు సంసారం చేసింది. అయిదుగురు పిల్లల్ని కన్నది. పుట్టింటివాళ్ళటోలెడు ఆస్తి ఇచ్చారు. ఇంకెందుకు గోల? పిల్లలు కలగకుండా ఆపరేషన్ చేయించుకుందిట వసుధ, మరీనయం! నాతో సంసారంకావాల్సి వుంటే కామాక్షిని వచ్చినట్లు అంగీకరించాల్సిందే, డబ్బులేక అందంలేక వయస్సులేక చదువులేక దీనావస్థలో నన్నే నమ్ముకున్నాక్షు శరీరం ఇస్తూన్న కామాక్షికి సంఘంలో ఒక స్థానం కల్పించటం చాలా అవసరం ఫలానా ఆఫీసరుగారి భార్య. అనే ముద్ర కామాక్షికి వేయించితే ఆ అల్పజీవి ఎంతసంతోషిస్తుంది? వసుధని నేను వదిలేస్తే పాపం అయిదుగురు పిల్లలతల్లిని భర్త వదిలేసాడు. మూర్ఖుడు అనే లోకుల సానుభూతి కాల్లలుగా వసుధకు లభించుతుంది. కామాక్షిని వదులుకుంటే నాకు శరీరసౌఖ్యమూ వుండదు. దానికీ పాపం వయస్సులో వుండటంవల్లేక కాలుజారింది అనే నిందకూడా వస్తుంది. దాని అందానికితోడు 'శీలం' కోల్పోయింది. అనే మాట కూడా నలుగురికీ తెలిస్తే ఇంక ఎవరు పెళ్ళిచేసుకుంటారు? అసలు దానిని పెళ్ళిచేసుకునే మగాడు దొరికితే అయిదుగురు పిల్లల తండ్రికి ఎదురుగా దెయ్యంలా భార్యవున్న మగాడికి ఎందుకు లొంగుతుంది? కామాక్షిలాంటి వంటరి ఆడపిల్ల ప్రక్కనున్నది అని తెలిసీ అయిదారునెలలు భర్తని వంటరిగా వదిలి పుట్టింటిలో మకాంవేసిన వసుధది మాత్రం తప్పుకాదా? ఏది ఏమయినా సంసారం కావాల్సి వస్తే కామాక్షి తోడని ఒప్పుకోవాలి. లేకపోతే ఎవరికి వారే యమునాతీరే. అంతే! నేరం నాది మాత్రంకాదు! సంసారం వీధిన పడవేస్తే దాని పాపాన్న దేపోతుంది. నేనేం చేయగలను?

## వసుధ స్వగతం

ఇదంతా నా పూర్వజన్మ కర్మ అనుకోవాలి. మరేమిటి! నా సంసారానికేదో దుష్టగ్రహం పట్టుకుని పీడిస్తోంది. మేమిద్దరం ఎంత అన్యోన్యంగా వుండేవాళ్ళం? ఆయన మాటకేనాడూ ఎదురుచెప్పేదాన్నికాదు. అల్లా ఎదురు చెప్పలేననేకాదూ ఇంతపెంట నా నెత్తిన రుద్దేడు? ఆరోజు ఎందుకనో లేత గులాబిరంగులోనీ లిచుక్కలున్న నిల్కుచీర తెచ్చారు. పండగా, పబ్బమూలేదు, ఇప్పుడెందుకు కొన్నారనుకుంటూ కట్టుకున్నాను దగ్గరగావెళ్ళి "ఎల్లావుందండినాకు!" అన్నాను.

"కొంచెం కుచ్చెళ్ళు తక్కువగా వున్నాయి నీకు! అయిదుగజాలే ఆ చీర. చవగ్గావచ్చింది కదా అని కొన్నాను." అన్నారు.

"ఫరవాలేదులెండి ఒక అరగజంగుడ్డ ఇలాంటిది కొని అతుకు వేస్తాను." అన్నాను ఆయన ఎక్కడ నొచ్చుకుంటారో అని.

"పోనీ నీకు ఇంకో మంచి చీర తెస్తాను ఆరుగజాలు పూర్తిగా వున్నది. కామాక్షికి సరిపోతుందేమో అడుగు. ఆ పిల్ల తీసుకుంటే ఇచ్చేద్దాము." ఖరీదెంత? అన్నాను.

"ఆఁ ఎంత వుంటుందిలే! నలభయ్యో, యాభయ్యో వుంటుంది."

"అంత ఖరీదుగల చీర ఆ పిల్ల ఎప్పుడూ కట్టలేదు. పుచ్చుకుంటుందో పుచ్చుకోదో!" అనుకున్నాను.

With the best compliments from

Cable : Kismatwala
Ring : Office : 5 Mill : 6&66

**JAMAL MILLS**

**Prop: Haji Shakoor Haji Jamal Noormohamed,**
**Manufacturers of :** JAMAL REFINED OILS.

**HEAD OFFICE :**
BOMBAY - 400 003.

**BRANCHES :**
VISAKHAPATNAM, AMADALAVALASA, VIZIANAGARAM
SALURU, CUTTACK, CALCUTTA, JEYPORE, RAIPUR.

**MILLS :**
"IQUBAL MILLS" VIZIANAGARAM, MANAL &
AL-FAROOQ MILLS, PONDURU.

**AMADALAVALASA - 532185.**
(R. S. Srikakulam Road)
(Dt. Srikakulam)

With Best Compliments of

**ARCO PHARMA**

**Vijayawada-520003**

*Manufacturers of :*

ARCOTONE : An excellent Restorative.
ARCOGYN : A high-quality Uterine Tonic.
ARCOZYME : A powerful Digestive Tonic.
ARCOALKA : An excellent Diuretic & Alkaliser.
KOFSTOP: A high dependable Cough Syrup.
RELAX : A plesant purgative-free from side-effects.

"నాలుగు దఫాలుగా ఇస్తుందిలే డబ్బు." అన్నారు.

"ఛఛ! డబ్బుకేంలెండి. మెత్తగా వుంది చీర. చాలా బాగుంది. తను నలుపుకదా! లైట్ కలర్ బాగానే వుంటుంది." అన్నాను. తర్వాత బజారుకెళ్ళినప్పుడు మెత్తటి సిల్కు చీరలు తీయించాను. జపాన్ సిల్కు చీరలు. నూటనలభయి, నూటఇరవయికి తక్కువ ఖరీదుల్లో లేవు! మడులూ, మాన్యాలూ, మరకత మాణిక్యాలూ ఏ ఆశదీ కోరదు. ఆప్యాయత అనురాగం, అభిమానం కావాలి! భార్యాభర్తల మధ్య కృత్రిమపు అరలుండకూడదు. ఏ విషయమైనా ఇద్దరూ స్నేహితుల్లా చర్చించుకోగలగాలి. ఆ లేతగులాబీరంగుచీర, సన్నటి నీలిరంగు చుక్కలచీర నాకెంతో నచ్చింది. అదినేను కట్టుకుంటే ఇంటిగలావిడ అరవయి ఏళ్ళ ముత్తయిదువువచ్చి,

"ఎంత బాగున్నావే! నా కళ్ళు దిష్టికొట్టేను ఒక వీశెడు మిఠాయి కొనిపడెయ్యి!" అన్నది. అల్లాంటిచీర ఇంట్లోచనువుగా వుంటుంది. పైగా ఖరీదుకేగదా ఇమ్మన్నది. అయినా ధర అంత తక్కువగా ఎందుకు చెప్పారు? ఒకవేళ ఆఫీసరుగారిహోదావున్నది కదా! అందుకని తక్కువకి ఇచ్చారేమో! సమర్థించుకున్నాను. మనసు తేలికగానే వుంది అప్పుడు. పాండ్స్ పౌడరుడబ్బా పెద్దది కొన్నారు. నేను పౌడరు వాడను, అని అతనికి తెలుసు. యార్డ్లీ తప్ప ఇంకేదీవాడరు.

"ఇంత పెద్దడబ్బా ఎట్లాచెల్లుతుందండీ" అన్నాను.

"ఏమో కొట్టువాడు ఇది బాగానే వుంటుందని ఇచ్చేడు." అన్నారుకాబోలునని సరిపెట్టుకున్నాను.

ఏదో జరూరుపనిమీద వూరు వెళ్ళి వచ్చేను.

"ఈ సారి మా నాన్నగారు పెద్దడబ్బా కొని పడేసారు. ఆ స్తమానూ అవగొట్టేస్తున్నానని పౌడరు" అంది కామాక్షి నేను అడక్కుండానే!

పౌడరుడబ్బా కామాక్షికి పడేసాను. కొట్టువాడు యార్డ్లీ వచ్చిందన్నాడు. అది కొన్నాను." అన్నారు ఇంట్లో.

"చూసేరా కామాక్షి పౌడరుడబ్బా మీరిచ్చినట్లు చెప్పలేదు వాళ్ళ నాన్నగారు కొన్నారు అని చెప్పింది" అన్నాను. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఆయన ఉలిక్కిపడి "అబ్బ ఏదో అందిలెద్దూ చిన్నవిషయాలు పట్టుకుని సాగదీయకు!" అంటూ విసుక్కున్నారు.




చిన్న విషయామా ఇది! భార్యకు తెలియకుండా భర్తవద్ద బహుమతులుపొందే ఆడవాళ్ళు ఏ తరగతికి చెందుతారో ఎవరికి తెలియదు? మర్యాదవున్న ఏ ఆడపిల్ల అయినా మగవాడిచ్చే చాటు బహుమతులు తీసుకోదు."

ప్రతిచిన్న విషయానికి అబద్ధాలుఆడే ఆడవాళ్ళు ఎంతకయినా తెగిస్తారు." అనేవారు. ఈయన అల్లాంటిది ఆ అబద్ధాన్ని ఎంత తేలిగ్గా అంగీకరించారు.?

భోజనం చేస్తోంటే ఎవరయినా వస్తేఎంతో విసుగ్గావుండి ముద్దనోట్లో పెట్టుకోలేక పోయేవారు. ఒకరోజు భోజనాలు చేస్తోవుంటేపక్కెడు కూర ఏదో తెచ్చి ఆయన విస్తట్లో వేసింది. నేను హడిలి పోయేను. ఆయనేమన్నా విసుక్కుంటారేమో: ఆ పిల్ల బాధ పడుతుందేమో అని. కాని విపరీతం.

"చాలా బాగా కుదిరింది ఈ కూర"అంటూ మెచ్చుకున్నారు. "అమ్మయ్య!" అని తేలిగ్గా నిట్టూర్పు విడిచాను స్నేహం, చనువూ పెరుగుతున్నాయి. చాపకింద నీరు చేడుతోంది చాపనాని చీకి పోతుంది. చిరిగిపోతుంది అని తెలుసుకోలేక పోయాను. అయినా గౌరవనీయమైన హోదాగల ఉద్యోగంలో వున్నారు అయిదుగురు పిల్లలు తండ్రి నలభయిఏళ్ళు దాటినవ్యక్తి ఇలాంటి చౌకబారు పనులు చేసిన నలుగురి నోళ్ళల్లోనూ నానటానికిసాహసించే వయస్సా ఆయనది? ఎల్లా ఊహిస్తాను మగవాళ్ళు తిరుగుతారు తిరగరనికాదు మాం సంతింటే పట్టుకు బొమికలు మెళ్ళోవేసుకుంటారా? "పచ్చబొట్టు పొడవటం మీకువచ్చుటకాదూ!" అంటూ ఒకరోజు వచ్చికూర్చుంది నల్లటిశరీరంలో పచ్చబొట్టు అందం ఒకటి తక్కువా? అయినా ఎవరి సరదా వారిది. అనుకున్నాను.

"మీరు కదలకుండా పడుకుంటేకాని నావల్ల కాదు." అంటూ ఈయన కంటిక్రిందుగా ఎడమచెంపమీద పచ్చబొట్టుండాలని ఆ పిల్ల.

"మీకు ఎల్లా కావల్సివస్తే అల్లాగేవుంటాను." అంటూ చాపమీద వెల్లకితలా పడుకుంది. ఆయన ఆవిడ గుండెలమీద చేయి ఆన్చి చెంపమీద సూదితో పచ్చపొడవబోతుంటే "బాబోయ్ కితకితలు" అంటూ కాళ్లూ చేతులూ గమ్మత్తుగా కొట్టుకోవటం వాళ్ళన్న గారాన్ని నేను భరించలేక చిరాకుగా.

"ఏమిటండీ అతిచనువు! ఆ పిల్ల ఏమన్నా అనుకోదూ! అన్నాను కామాక్షి వెళ్ళిపోయాక

"నువ్వు వట్టి వెర్రి పీరువు అనుకునేదయితే నా ముందు వెల్లకితలా పడుకుంటుందా! అందం తా ఒక తమాషా నువ్వు కనిపించిన తండ్రిముందుకాని. అన్నలముందరకాని. చివరికి నా ముందుకాని అల్లావెల్లకితలా పడుకోగలవా? మగవాళ్ళముందు అంతచనువు ప్రదర్శన. అదంతా ఒక తమాషాయేలే! చెప్పినా నీకర్థంకాదు."

ఆయన మాటలమీద నాకు బాగ నమ్మకం నాకన్న ఎన్నోవిధాల ఎంతో అందమైన ఆకర్షనీయమైన స్త్రీతో ఆయన చనువుగా సరదాగా కబురు చెబుతూ వుండేవాడు. ఊసుపోత కాలక్షేపం కబుర్లుఅని నాకూ తెలుసును. ఏదన్నా, కాలక్షేపానికైనా అది ఆస్త్రీలకు కూడా అలవాటయిన పద్ధతే అని నాకు తెలుసును. నా స్థానం మరి ఈ వంకర టింకర కామాక్షికి దారపొయ్యాలని ఎందుకుఆయనికిఅన్పించిందో స్వతహాగా ఎవ్వరికీ అపకారం చెయ్యలేని స్వభావం ఆయనది. ప్రక్క ఇంటిలో వుండి మా సంసారం ఆనుపానులు అన్ని

అవగాహన చేసుకుంది. తనకా పెళ్ళిఅయ్యే యోగ్యతలేదు. ఇంతడబ్బు జీతం వున్న మగాడు దానికి కలలోకూడా దొరకడు ఉద్రేకంలో కాలు జారాడు. కాలనాగులా కాళ్ళకు చుట్టుకుంది. నాతో మామూలుస్నేహం నటిస్తూనే ఆయనకి శరీరం ఇచ్చింది. ఇప్పుడు పేరు కాదంటే నుయ్యో గొయ్యో చూసుకోవాలని భయపెట్టి వుంటుంది. దానితో లోబడిపోయేవు ఆమె నేడన్న అంటే అన్నం తినరు. నీళ్ళు తాగరు. దాని అదృష్టమూ, నా దురదృష్టమూ. భార్యతో ఇరవయి సంవత్సరాలు కాపురము చేసిన శరీరంతో కామాక్షిని ముట్టుకుంటే తప్పులేదు. పెళ్ళికాక, ఆయేదాలేక అయిదుగురు పిల్లల తండ్రిని కుంటి కుర్రీ కాని భార్య ప్రతికుండగా భార్యతో స్నేహితురాలుగా నటిస్తూ స్నేహితురాలి భర్తకే శరీర మర్పించి దాహం తీర్చుకున్న కామాక్షిదితప్పు లేదు. మీ రిద్దరూ చేస్తున్నపని తప్పు మర్యాద అయిన పనికాదు. నడివయస్సులో సంసారాన్ని అపనిందల పాలు చెయ్యకండి. కామాక్షికి వేరే పెళ్ళిఅయ్యే మార్గం చూడండి కావల్సివస్తే ఆమె పెళ్ళికి ధన సహాయం చేయండి. ఆమెకు కూడా నాదీ అనే ఒక సంసారం గౌరవప్రదంగా ఏర్పడే మార్గం చూడండి అంటే నాది తప్పు. కామాక్షి ఇంట్లో వుంటానికి ఒప్పుకుంటేనే నువ్వూ నీ పిల్లలూ వుడండి. లేకపోతే మీరు దిక్కున్నచోటికి పొండి" అంటూ ఈయన.

"నీకన్నా నాలోఏదో అధికృతవున్నదిక నుకేనన్ను ప్రేమించాడు ఆయన. నీలో చురుకుతనం భర్తను మెప్పించి అనురాగం పొందగలిగే తెలివిలేవు. మే మిద్దరం పరస్పరం ప్రేమించు కున్నాము. తాళిగట్టి అయిదుగురు పిల్లల్ని కన్నంత మాత్రాన నీకేదో హక్కు వున్నట్లు మాట్లాడకు. నువు తాడు కట్టించుకున్నావు నేను కట్టించుకోలేదు. అంతే తేడా, అని తెగేసి చెప్పేసింది. పైగా తెల్లతోలు వుండగానే సరికాదు. భర్తను ఆకట్టుకోకల గాలి, కౌగిలిలో కోటిస్వర్గాలు చూపించ గల గాలి అని కపిత్వం మన బంగారం మంచిదవ్వాలి కాని కంసాలి ఏం చేయగలదు? పరువూ మర్యాదా దానికి అక్కరలేదు. ఆయనకీ అక్కరలేదు, మధ్యన నేనేం చేయగలను? వాళ్ళు పతనావస్థలో అధోగతిలో దిగజారడానికి నేనేం కారణం కాదు. వాళ్ళకి సౌశీల్యమూ సచ్చింతనా లేకపోవడానికి నాదేం బాధ్యత? మగవాళ్ళని కాపలా కాయగలమా? నేరం నాదిమాత్రం కాదు. ఆయనకి గౌరవం ఉద్యోగ ధర్మం, హోదా, పిల్లలూ కావాలంటే నన్ను నా మాటనీ గౌరవిస్తారు. లేకపోతే ఆయన ఇష్టం! ఆ వయినా ఈ సంసారం ఏల్లా వీధిన పడి నా నేరం నాది మాత్రం కాదు.

## కామాక్షి స్వగతం

అమ్మ రోజు తిట్టే నువ్వెప్పుడు వదులావే శనిగ్రహమా? అని వాళ్ళ వదిలించుకోండే నే నెల్లా వదులాను? అక్కయ్యలందరికీ పెళ్ళిళ్ళయ్యేసరికి వున్న ఆస్తి అంతా హారతి కర్పూరంలా కరిగిపోయింది. నాకు చిన్నప్పట్నించీ చదువంటే ఆసక్తిలేదు. బలవంతంగా అన్నయ్యలు బడికిపంపితే కడుపులోనొప్పి



ఆర్థిక మంత్రులైన గృహిణులకు—

జీతాల రోజునే మీ బడ్జెట్ నుంచి లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంకొరకు కేటాయించండి

జీతాల రోజే మీ ప్రీమియం చెల్లించే రోజు


లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మీరు లైఫ్ ఇన్సూరెన్స్ తగినంతచేసారా?
పిల్లల చదువులకి, వివాహానికి, టాక్స్ కట్టటానికి,
వృద్ధాప్యంలో ఇంకా ఇతర అవసరాలకు
తగిన సదుపాయంచేసారా?
మీ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజంటుగాని లేదా
మీ దగ్గిరలోనున్న ఎల్ ఐ సి ఆఫీసులో గాని
మా ప్రణాళికల వివిధ శ్రేణులు సంతోషంగా
తెలియజరుస్తారు.

RADEUS/LIC/AS-17

ఆపీ కాలుమంటపీ ఇంటికి వచ్చేదానిని. నాకు చిన్నప్పట్నుంచీ పెళ్ళి చేసుకోవాలనీ, నోములూ, వ్రతాలూ చేస్తూ పిల్లల్నికంటూ సంసారం చేసుకోవాలని కోరిక. పెళ్ళి అనేది నా మనస్సుకి మధురమయిన కల! నాలుగో అక్కయ్య పెళ్ళికే నాకు పాతికేళ్ళు వచ్చాయి నాలుగోబావ అస్తమానూ నా కేసి తినేసేలా చూసేవాడు. ఒకోవేళ అక్కయ్యకన్నా నేనే కంటికి నదరుగా కనిపిస్తానో ఏమిటో! ఒక నాడు అక్కయ్య స్నానానికివెళ్ళిందితువ్వాలు ఇవ్వామని గదిలోకి వెళ్ళాను. గబుక్కున నా చేయి పట్టుకున్నాడు. "కామాక్షీ" అంటూను ఏమిటి బావా చేయి వదులు అన్నాను. పైకి అలా అన్నాను కానీ పురుషస్పర్శ తగిలే సరికి నా వొళ్ళు గగుర్పొడిచింది. పరవశం చెందింది. బలవంతం చేస్తే బాగుండును బావ అన్పించింది.

"నన్నన్యాయం చేసారు కామాక్షీ. నిన్ను చూపించకుండా మీ అక్కయ్యని చూపించారు నిన్ను చూస్తే నిన్నే చేసుకుందును" అన్నాడు నాలుగోబావ. ఆమాట నిజమే! అక్క ఏమీ బాగుండదు. మొహం ముదిరిపోయింది. వున్న రెండెకరాల పొలం అమ్మితేకాని దానికి ఈ సంబంధం కుదరలేదు. గుడ్డిలో మెల్లలా మమ్మల్నిద్దర్నీ చూసినవాళ్ళు నన్నే చేసుకుంటాము అనేవారు. పెళ్ళిచూపులప్పుడు నన్ను మామయ్యగారింటికి పంపేసారు. అందుకనే మా నాలుగోబావ అక్కయ్యని చేసుకుందుకు సిద్ధపడ్డాడు. ఉద్యోగం సద్యోగం లేనిముప్పయ్ ఏళ్ళ వ్యవసాయదారుడికి. పన్నెండువేలు కట్నం ఎవరు ఇస్తారు? అక్కపెళ్ళి కానన్నాళ్ళు మీ ఆఖరమ్మాయిని ఇస్తే చేసుకుంటాము అంటూండేవాళ్ళు. ఇంకేం! అక్కపెళ్ళి అయిన మర్నాడే నాకోసం పెళ్ళికొడుకులంతా తహతహలాడుతుతూ ఇంటిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తారనుకున్నాను. ఇప్పుడు అయిదారేళ్ళయిపోవచ్చింది. ఒక్కళ్ళకీ నేను నచ్చటంలేదు! అక్కయ్యల పెళ్ళిళ్ళతో సంసారం అప్పులపాలు అయింది. అన్నయ్యలా వాళ్ళ వాళ్ళ సంసారాలతో పీకలబంటిదాకా కూరుకుపోయి వున్నారు. ఎప్పుడన్నా యోగక్షేమాలడుగుతూ ఒక కార్డుముక్క వ్రాసి పడేస్తారు. అంతే అమ్మరోజూ నన్ను తిట్టి పోస్తూ వుంటుంది. శనిముఖం, పీడగొట్టుది. అంటూను. వయస్సు ముదిరేదాకా పెళ్ళి చేయక పోవటం నాదా తప్పు! ఏ రెండో పెళ్ళివాడికిచ్చి చేసినా ఈసరికి నా పిల్లలకి పెళ్ళి ప్రయత్నాలలో వుందును, నలుపు అని ఒకరు. వయస్సు చాల ఎక్కువ అని ఒకరు! బంధువులంతా "మీ కామాక్షికి పెళ్ళి ఎప్పుడు?" అంటే చూస్తున్నాం సంబంధాలు అంటారు హుందాగా! ఎప్పుడు చూసారు! ఎక్కడ చూసారు! నాలుగోబావకి నామీద చాలా ఇష్టం! అక్క దెయ్యంలా బావని కొంగుకి కట్టుకుంటుంది. అవును. అక్కకిమటుకు బావ అపురూపం కాదూ! దొరక్క దొరక్క దొరికిన మొగుడాయె! ఇరుగూ పొరుగూన వున్న మగాళ్ళంతా నాకేసి చిన్నపిల్లలు తీపి వస్తువుని చూసినట్లు చూస్తూ నోళ్ళు చప్పరించుకుంటూం



టారు. అందరూ పెళ్ళిళ్ళు చేసుకునీ పెద్ద పెద్ద సంసారాలున్నవాళ్ళే అదేం ఖర్మో! పెళ్ళికాని యువకులు ఎవరూ నాకేసి చూడరు. ఒకవేళ ఏ ప్రక్కింటి పిన్నిగారి తమ్ముడో బావగారి కొడుకో వచ్చినా మాట కలిపేసరికి పిన్నిగారూ అనో, అక్కగారుఅనో వరసలు పెడతారు వెధవలు. క్షుద్రవెధవలు! వాళ్ళ కళ్ళకి నేను పిన్నిని. అక్కనిలా తప్ప, తీయనైన ప్రణయమధువుని అందించే వధువులా కనపడను కాబోలు! ఎన్నో సినిమాలు చూసాను. సినిమాలంటే నాకు ప్రాణం ఒకరోజు పోట్లాడుకుంటారు మరురోజు డ్యూయెట్లు పాడుకుంటూ ఒకరినొకరు కలిసిపోతారు. అబ్బ! తలుచుకుంటేనే ఇంత హాయిగా వుంది. అనుభవిస్తే ఇంకా ఎంత హాయిగా వుంటుందో నా మనస్సు మండుతోంది వయస్సు కొల్చుకు తింటోంది. ఏదీదారి. అని ఆలోచిస్తూంటే నాకు రాత్రిళ్ళు కంటిమీదకు కునుకు వచ్చేదికాదు.

జగపతి మంచివాడు మర్యాదస్తుడే. వసుధ కూడా అందమైనది ఇద్దరూ చూడముచ్చటగానే వుంటారు వసుధకి వాళ్ళాయన అంటే చెప్పలేనంత ఇష్టం. మాటకుముందు "మా వారికి అది ఇష్టం ఇది ఇష్టం అంటూ ఇరవయి నాలుగ్గంటలూ భర్తగారి ఇష్టానిష్టాలే చెబూ వుంటుంది. ఆవిడకి భర్తకంటే వేరు ప్రపంచం లేదు కాబోలు అనిపిస్తుంది. అయినా అంతే ఇంట్లో వున్నంతసేపూ "వసూ వసూ" అంటూ కూడా తిరుగుతూనే వుంటాడు. ఏమాట కామాట చెప్పుకోవాలి. వసుధ మా అక్కలకన్నా చాలా నయం. భర్తని ఎవరన్నా ఎత్తుకు పోతారన్నట్లు మా అక్కలు బావల కూడా కూడా తిరుగుతోంటారు. పాపం వసుధ అమాయకురాలు. నేను జగపతి పేకాడుకుంటూన్నా "టీ"లూ టిఫెన్లూ చేసి తెచ్చేది. వాళ్ళు ఎక్కడికి వెళ్ళినా నన్ను కూడా తీసుకువెళ్ళేవాళ్ళు. పిల్లలుకూడా 'ఆంటీ ఆంటీ' అంటూ కూడా కూడా తిరిగేవారు. పెద్దపిల్లలు మగపిల్లలు ఎక్కడో హాస్టల్స్‌లో వుండేవాళ్ళు. చిన్నపిల్లలిద్దరూ కూడానేవుండేవాళ్ళు. జగపతికేం? బోలెడంత ఆస్తి వున్నవాడు! వెయ్యిరూపాయలు జీతంవున్న ఉద్యోగస్థుడు! ఆ రోజు బాగా వర్షం. నాకిప్పటికీ తలుచుకుంటే ఎంతో ఆనందంగా వుంటుంది. వంటల్లో సాయం చేయటానికి వెళ్ళాను. ఆయన నన్ను చేతుల్తో చుట్టేసి పడగ్గదిలోకి తీసుకు వెళ్ళాడు. నాకేం భయం వెయ్యలేదు నలభయ్ ఏళ్ళుంటేనేం? అయిగురు పిల్లలు భార్య వుంటేనేం? పెళ్ళికాని యువకులు ఎవరూ చేయలేని సాహసం ఆయన చేసాడు. నా ముప్పయ్ రెండేళ్ళ శరీరం, పదహారేళ్ళ పిల్ల అప్పట్నుంచీ, ఎదురు చూస్తున్న ఆనందం జగపతిద్వారా పొందగలిగాను. అయితే అదే క్షణంలో నా సంగతీ ఆలోచించాను. జగపతి భార్యదగ్గిరలేక అనువుగా దొరికానుకదా అని నన్ను అనుభవించాడు. తీరా భార్య పిల్లల్ని ఎత్తుకుని వచ్చేసరికి ఆవిడదే పై చేయి అవుతుంది. నాక్కావల్సింది శరీరతృప్తికాదు. ఏదో ఒక విధంగా ఒక ఇల్లు ఏర్పాటుకావాలి. జగపతి కాల్చిన ఇనుములా వున్నాడు. వేడి

మీద కరుగుతున్న ఇనుము మీద సుత్తి దెబ్బ వేస్తేనే మనకి కావల్సిన విధంగా లొంగుతుంది. అందుకనే రెండుచేతుల్లో ముఖం దాచుకుని అతనికి జాలి కలిగేలాగా భోరుమంటూ ఏడిచాను.

"ఏమిటి కామాక్షీ తప్పయిపోయిందిక్షమించు" అన్నాడు.

"వచ్చాం! తప్పయిపోయింది అంటూ నా ముఖంకేసి ఇంక చూడడు కాబోలు! ఇప్పుడేది దారి? ఈ అనుభవం మళ్ళీ నాకెలాగ దొరుకుతుంది అనుకున్నాను.

"నన్ను నన్నెవరు పెళ్ళి చేసుకుంటారండీ" అంటూ వీలయినంతగా వెక్కిళ్ళు పెట్టాను. గాభరాపడ్డాడు గురుడు. పాపంమర్యాదస్థుడు ఏం చేస్తాడు. అదే మరో మగాడయితే "ఆ! ఎవళ్ళు చూదొచ్చారు లెద్దూ" అనేద్దుడు. అందులో సినిమాలన్నీ బాగా వంటపట్టాయేమో నాకు కన్నీళ్ళు బాగ వస్తాయి.

"నిన్ను నిన్ను వదలను కామాక్షీ! నామాట నమ్ము నేనూ ఉద్యోగస్థుడ్ని" అని ప్రమాణం చేశాడు. నాకు వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. అనుకోకుండా పెద్దభాన్ని తగిలింది జగపతికేం లోటు? చిన్నప్పుడుపెళ్ళి అవటంచేత అయిదుగురు పిల్లలతండ్రి అయినాడుకాని నలభయ్యేళ్ళు అంటే నాకు సరయిన ఈడువాడుకదా! పెళ్ళి కాకుండా జగపతి పెళ్ళికొడుకుగా వస్తే నేను నచ్చుతానా? నాలాంటి చదువులేని, అందంలేని వయసు మళ్ళిన స్త్రీని ఎవడు పెళ్ళి చేసుకుంటాడు? పాతికవేలు కట్నంఇచ్చి అతనికి అయిదుగురు పిల్లల్నికని అతని కలిమిలేముల్లో సుఖదుఃఖాల్లో భాగస్వామిని అయిన స్త్రీని. పుట్టింటికి వెళ్ళిన తరుణంలో ఇంత మోసగించిన మగవాడ్ని ఎలా నమ్మటం? అమ్మా నాన్న బ్రతికుండగా నాకు పెళ్ళి చేయలేరు. జగపతినే అదును చూసుకుని ఒక నొక్కు నొక్కాలి. పెళ్ళికూతురుగా నేనెవ్వరికీ నచ్చను. అమ్మా, నాన్నల తరువాత నేను అన్నల ఇళ్ళమ్మటో అక్కల ఇళ్ళమ్మటో పడి వుండాలి, నాలుగో దానికి కొంచెం ఇష్టపడినా ఆక్కకి తన సంసారంలో నేను ఇమడటం ఇష్టం వుండదు. అయినా రక్తసంబంధం తో బుట్టువు దాని సంసారం పాడుచేసి 'బావ'తో ఎలా కలుస్తాను? జగపతినే వదులుకోకూడదు. వసుధకేం? అయిదుగురు పిల్లల్ని కన్నది. ఇరవయి ఏళ్ళు సంసారం చేసింది బోలెడాస్తి వుంది. జగపతి మోహం ఉద్రిక్తతలో నుండగానే. నా భవిష్యత్తుకి పునాది వేసుకోవాలి. నా జీవితానికి ఒక స్థిరత్వం కల్పించుకోవాలి:

"ఏమండీ దేవతలాంటివాడు వసుధగారు! ఆమెకు నా ముఖం ఎలా చూపెట్టనండీ" అంటూ మళ్ళీ ఏడిచాను తన భార్యని దేవత అని నేను పొగడగానే ఇంకా జావకారి పోయాడు మానవుడు.

"నీదెంత మంచి హృదయమో కామాక్షీ"

"వసుధకి నేనంటే ప్రాణం. నా మాటకి ఎదురు చెప్పదు. దానికి నేను నచ్చచెబుతాను" అన్నాడు. వెర్రిపీరు ఏ ఆడదయినా ఎంత మంచిదయినా భర్తని ఎంత ప్రేమించేదయినా, నీకో సవతినితెచ్చి నెత్తికెక్కిస్తాను అంటే సహిస్తుందా! నాకే ఈ పళంగా 'వసుధ' పుటలోనే ఏదో జబ్బుచేసి చచ్చిపోతే బాగుండును అన్పించుతోందే! ఇంక వసుధకళ్ళకి నేనొక చీడపురుగులాగ కన్పించటంలో వింత ఏముందీ అయినా స్త్రీని స్త్రీ సవతిగా భరించలేదు.

"ఈ లోకాన్నంతటినీ నీ కోసం ఎదిరిస్తాను" అంటున్నాడు జగపతి మంచిపూటే.

కాని ఒక సందేహం! ఇది ఎన్నాళ్ళు నిలుపుకోగలుగుతాడు? తనమాట వినకపోతే ఇరవయిఏళ్ళు సంసారం చేసిన భార్యనే వదులుకుంటానన్నాడే లేచి వచ్చినదాన్ని నన్నెన్నాళ్ళు గౌరవంగా చూడగలడు? ఏమయినా జగపతి నడికయస్సులో వున్నాడు. పాపం వసుధ మంచిమనిషే కాని ఏంచేస్తాం! ఒకళ్ళ జీవితాలు పాడుఅవుతాయని నేను మడికట్టుకు కూర్చుంటే నా కోరికలు తీరేదెలాగు? ఎవళ్ళెలా పోతేనేం. నా వయస్సులోని వాంఛలు నేను జగపతితో తీర్చుకోక తప్పదు. అతనిలొపేడి చల్లారేసరికి ముసలివాడయిపోతాడు. అంచేత నామీద ఇంకొకరు వచ్చేందుకు అవకాశం వుండదు. తర్వాతంటారా నందో రాజా భవిష్యతి! ఇప్పుడు నన్ను నిత్యం తిట్టే వసుధ అంటె జగపతికి విపరీతమయిన ద్వేషం కలుగుతోంది. ఆమె ముఖం చూస్తే చాలు. ముడుచుకు పోతున్నాడు.

నిన్ను ఏమన్నా అంటే దానిముఖం చూడబుద్ధి కావటంలేదు అంటాడు. మా మధ్య సవతుల సంబంధం కాకుండా, మరే వరస పెట్టుకున్నవసుధ నన్ను నెత్తిమీద పెట్టుకునేమాట వాస్తవం.

పాపం! "ఆమె బాధపడుతున్నారు" అంటాను. అతని ఎదురుగా వసుధమీద నేను బోలెడు సానుభూతి కురిపిస్తూ వుంటాను.


రిపబ్లిక్‌డే. శుభాకాంక్షలతో

# శ్రీ వెంకటేశ్వర పేపర్స్

బందరు రోడ్డు

విజయవాడ-2.

దాంతో జగపతికి నా మంచితనంమీద బాగా నమ్మకం కుదురుతుంది. నా మంచితనంతోనే జగపతి నాకాళ్ళముందు బందీగా పడి వుండేలా చేయాలి. ఎవరో నాకు రక్తసంబంధం లేని వసుధ అంటే ఆమె సంసారం అంటే నాకెందుకు జాలి కలగాలి. ఆ వుండేజాలి జగపతికి వుండాలి, అతని సంసారంమీద అతనికి జాలి సానుభూతి వుండాలి. ఒక యువతి పొందుకోసం ఇరవయి సంవత్సరాలు సంసారంచేసిన అగ్నిసాక్షిగా తాళికట్టిన అయిదుగురు పిల్లలతల్లిని వీధులపాలుచేసి తాను నవ్వులపాలు అవటానికి సాహసించే అతనికి లేని నీతినియమాలు, జీవితంలోని వసంతకాలమంతా, శిశిరంలా గడపాల్సి వచ్చిన నాకెందుకు వుండాలి. ముప్ఫయ్యేళ్ళు అంటే మనిషి జీవితంలో దాదాపు మధురాతి మధురమయిన కాలమంతా గడిచిపోయినట్టే. బంగారుకలలుకనే కన్నె ప్రాయమంతా కరిగి పోయినట్టే. ఇంక శరీరంలో వాంఛలవేడికి ఆగలేక ఎవరైతేనేం అన్నట్లుగా ఈ మాత్రం సౌఖ్యానుభూతికికూడా నోచుకోకపోతానేమో అనే దుర్బలత్వంవల్ల లొంగిపోవటం! పిల్లల్ని అందునా ఆడపిల్లల్ని కనటం ఒక్కటేకాదు. వాళ్ళల్లో ఏ ఏ కోర్కెలు చెలరేగుతున్నాయో, కనిపెట్టి వాళ్ళని సకాలంలో ఒక భద్రమయిన జీవితంతో కుదురుకునేలా చేయటం కన్న ఆడపిల్లల తల్లి తండ్రులకి వేరేకర్తవ్యం వుండకూడదు. నాలా ఆడపిల్లలు ఎవళ్ల జీవితాలు వాళ్ళే దిద్దుకురావాల్సి రావటం ఎంత శోచనీయం? నేనిలా అయిదుగురుపిల్లలతండ్రిని భార్య బ్రతికుండగానే మళ్ళీ పెళ్ళికి పురికొల్పాల్సివచ్చిందంటే ఆ బాధ్యత, తప్పు వారిది. వయస్సు ముదిరినదానికి పెళ్ళిపేరంటాలు చేయకుండా ఆస్తిపాస్తులు మిగల్చకుండా రోజూ ప్రతీ చిన్నపనికీ వంకలు పెట్టుతూ నువ్వే దరిద్రకొట్టుదానివి. శని గ్రహానివి అనితిట్టే తల్లితండ్రులతో ముప్ఫయ్యేళ్ళు దాటినా, కలిసి బ్రతికినదానికి అయిదుగురు పిల్లలతండ్రితో సవతితో కాపురంచేయటం పెద్ద కష్టమేమీకాదు. నేనిలా నాదారినేను అడ్డదారి అయినా, తప్పుదారి అయినా త్రొక్కావంటే ఆ నేరం నాదిమాత్రంకాదు, నన్ను ఒకదారిలో పెట్టలేని అసమర్థులైన నా తల్లి తండ్రులది.

## గమనిక

197 వ పేజీలో ప్రారంభమైన శ్రీమతి బి. వి. యస్. అచ్యుతవల్లిగారి రచన "జగపతి - స్వగతం" అని ప్రచురించబడింది. దానిని "నేరం నాదిమాత్రం కాదు" అని చదువుకొనవలసింది.

With best compliments from

**Jhansi Lakshmi Fancy Stores**

**Prakasam Road, Governorpet, VIJAYAWADA-2**

All kinds of Suitcases and Bages are available at reasonable Rates.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో

**దుర్గా వేబ్రిడ్జి**

భవానీపురం

విజయవాడ-1